# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 14-2-2023 RNI No.52865/93-Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 146 పేజీలు:6 వెల: రూ.1/-


## సీఎం కేసీఆర్ కొండగట్టు పర్యటన షెడ్యూల్ విడుదల..

హైదరాబాద్, ఫిబ్రవరి 13:ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్లుండి కొండగట్టులో పర్యటించనున్నారు. కేసీఆర్ కొండగట్టు పర్యటనకు సంబంధించి షెడ్యూల్ విడుదలైంది. బుధవారం ఉదయం 9 గంటలకు కేసీఆర్ ప్రగతి భవన్ నుంచి బేగంపేటకు బయల్దేరుతారు. బేగంపేట నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కొండగట్టుకు చేరుకుంటారు. ఉదయం 9:40 గంటలకు సీఎం కేసీఆర్ కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుంటారు.

కోనేరు పుష్కరిణి, కొండలరాయుని గుట్ట, సీతమ్మ వారి కన్నీటిధార, భేతాళ స్వామి ఆలయంతో పాటు తదితర ప్రాంతాలను సీఎం పరిశీలించనున్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు అధికారులతో కేసీఆర్ సమీక్షించనున్నారు. సమీక్ష ముగిసిన వెంటనే కేసీఆర్‌కు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు. ఇక సీఎం కేసీఆర్ పర్యటన ఏర్పాట్లను చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషా పరిశీలించారు.వాస్తవానికి సీఎం కేసీఆర్ మంగళవారమే కొండగట్టుకు వెళ్లాల్సి ఉండే. కానీ మంగళవారం కొండగట్టుకు హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఇబ్బందులు కలిగించొద్దనే ఉద్దేశంతో బుధవారానికి వాయిదా వేసుకున్నారు సీఎం.

## సిరియా ..భూకంప మృతుల సంఖ్య 33 వేలు

సిరియా ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తుర్కియే.. సిరియా ప్రాంతాల్లో గత సోమవారం తెల్లవారుజామున భారీ భూకంప సంభవించిన సంగతి తెల్సిందే. వరుస భూకంపాలతో సిరియా.. తుర్కియే ప్రాంతాల్లో భారీ భవంతులు నేలకూలాయి. ఈ భారీ దుర్ఘటనలో 2వేల మంది అదే రోజు మృత్యువాతపడగా అనేక మంది గాయాల పడ్డారు. అయితే శిథిలాల కింద వేలాదిమంది చిక్కుకుపోవడంతో సహాయ బృందాలు వారికి బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నాయి.తుర్కియే.. సిరియాల్లో భూకంపం సంభవించి వారం రోజులు గడుస్తోంది. ఈ నేపథ్యంలోనే మృతుల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వచ్చింది. తాజా సమాచారం మేరకు భూకంప మృతుల సంఖ్య 33 వేల 179 మంది మరణించగా సుమారు 92 వేల మంది క్షతగాత్రులుగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే వారం రోజులు గడిచి పోవడంతో శిథిలాల కింద ఇరుక్కున్న వారు ప్రాణాలతో బయట పడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి.ఈ నేపథ్యంలో భూకంప మృతుల సంఖ్య 50 వేలకు పైగా చేరే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగా శిథిలాల కింద ఇరుక్కుపోయిన వారి ఆర్తనాదాలతో ఆయా ప్రాంతాలు హృదయ విదారకంగా మారాయి. సహాయక బృందాలు శిథిలాలను తొలగిస్తున్న క్రమంలో కొందరు మృత్యుంజయులుగా తిరిగొస్తున్నారు.ఈ క్రమంలోనే 101 గంటలకు శిథిలాల కింద చిక్కుకున్న అద్నాన్ మహమ్మద్ అనే వ్యక్తి 17 ఏళ్ల యువకుడు దాహార్తి తాళలేక తన మూత్రనే తాగి ప్రాణాలతో బయటపడ్డాడు. అలాగే అదియామన్ అనే చోట నాలుగేళ్ల చిన్నారి 105 గంటలపాటు శిథిలాల కింద ఇరుక్కుపోయి ప్రాణాలతో బయట పడింది. కిరిఖాన్లో 50 గంటల తర్వాత ఓ మహిళను జర్మనీ బృందం కాపాడింది.మరోచోట శిథిలాల కింద ఇరుక్కున్న 20 ఏళ్ల విద్యార్థిని వాట్సాప్ కాపాడింది. అలాగే ఓ చోట తల్లి బొడ్డు ఊడకుండా పుట్టిన ఓ చిన్నారిని సహాయ బృందం రక్షించింది. కిర్ ఖాన్ నగరంలో 88 ఏళ్లను బామ్మను తాజాగా తుర్కిష్.. జర్మనీ బృందాలు కాపాడాయి. ఇక భూకంప సమయంలో ఇద్దరు నర్సులు తమ ప్రాణాలకు తెగించి నవజాత శిశువులను కాపాడిన వీడియో తాజాగా నెట్టింట్లో వైరల్ గా మారింది.మరోవైపు భూకంప ప్రాంతాల్లో భారీ నిర్మాణాలు చేసిన 130 మంది గుత్తేదారులపై తుర్కియే అధికారులు అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. వీరిలో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. కాగా భూకంప పరిస్థితిని ఆసరా చేసుకుని కొందరు దోపిడీలకు పాల్పడుతుండటంతో ముఠాలను కట్టడి చేయాలని ప్రభుత్వం పోలీసులను ఆదేశించడం శోచనీయంగా మారింది.

## టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తి : ఎస్ఈసీ వికాస్ రాజ్

హైదరాబాద్, ఫిబ్రవరి 13: టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తయినట్లు ఎస్ఈసీ వికాస్ రాజ్ పేర్కొన్నారు. హైదరాబాద్ – రంగారెడ్డి –మహబూబ్‌నగర్‌లో ఓటర్ల నమోదు పూర్తయిందని తెలిపారు. 2022, డిసెంబర్ 31వ తేదీ నాటికి 3 జిల్లాల్లో ఓటర్ల సంఖ్య 29,501. కాగా కొత్తగా 1,131 ఓటు హక్కు దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఆ దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 23న తుది జాబితా ప్రకటిస్తామన్నారు.

గతంలో తిరస్కరించిన 1,440 దరఖాస్తుల్లో 788 సరైనవే అని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలను ఈసీకి పంపుతామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌తో 9 జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటా, వ్యయ పరిమితి నిబంధన లేదని స్పష్టం చేశారు.

ఈ ఎన్నికకు సంబంధించి ఈ నెల 16వ తేదీ నోటిఫికేషన్‌ను విడుదల కానుంది. ఫిబ్రవరి 23వ తేదీ వరకు నామినేషన్లకు అవకాశం కల్పించారు. మార్చి 13న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. 16న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్ దక్కించుకున్న శుభ్‌మన్ గిల్..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:ఇండియన్ టీమ్ తరపున నిలకడగా రాణిస్తున్న యంగ్ అండ్ టాలెంటెడ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్. మూడు ఫార్మాట్లలోనూ భారీగా పరుగులు సాధించిన వ్యక్తిగా రికార్డుల్లో తన పేరును లిఖించునున్నాడు. ముఖ్యంగా పోయిన నెల జనవరిలో జరిగిన వన్డే, టీ20 మ్యాచ్ లలో గిల్ చెలరేగిపోయాడు. దీంతో తాజాగా ఐసీసీ ప్రకటించిన ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు అతన్ని వరించింది.

శ్రీలంక, న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ లలో భారత్ గెలుపుకై గిల్ మంచి కృషి చేశాడు. మొత్తానికి అన్ స్టాపబుల్ యాటిట్యూడ్ తో తను బాదిన సెంచరీలు ఇండియన్ టీమ్ కు సిరీస్ లు సాధించి పెట్టింది. న్యూజిలాండ్ సిరీస్ లో భాగంగా హైదరబాద్ లో జరిగిన తొలి మ్యాచ్ లో గిల్ డబుల్ సెంచరీ చేసి వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన యంగెస్ట్ ప్లేయర్ గా నిలిచాడు. మొత్తంగా మూడు సెంచరీలతోపాటు జనవరి నెలలో శుభ్‌మన్ గిల్ 567 రన్స్ చేయడం విశేషం.కాగా, ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు కోసం గిల్ తో పాటు సిరాజ్, డెవోన్ కాన్వే కూడా పోటీ పడ్డారు. గతేడాది అక్టోబర్ లో విరాట్ కోహ్లి తర్వాత ఈ అవార్డు అందుకున్న ఇండియన్ ప్లేయర్ గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇక ఐసీసీ వుమెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు ఇంగ్లండ్ కు చెందిన గ్రేస్ స్క్రివెన్స్ కు దక్కింది. ఈ అవార్డు గెలుచుకున్న అత్యంత పిన్న వయసు ప్లేయర్ గా ఆమె నిలిచింది. అండర్ 19 వుమెన్స్ టీ20 వరల్డ్ కప్ లో ఆమె నిలకడగా రాణించింది.






-రాధశ్రీ

సెల్:9494481210


# మహిళలు బాడీ షేమింగ్ నుంచి బయటపడాలి..

### –తెలంగాణ గవర్నర్ తమిళి సై పిలుపు

హైదరాబాద్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య బాడీ షేమింగ్ .దీన్ని భరించలేకనేనేమో.. మహిళలంతా అందంపై దృష్టి సారిస్తున్నారు. బాడీ షేమింగ్ నుంచి బయటపడాలి.. మెరుగ్గా మారాలన్న తపనే ఎన్నో మానసిక ఆరోగ్య పరిస్థితులకు దారి తీస్తోంది. ఒక్కసారి సోషల్ మీడియా ను పరిశీలిస్తే వ్యక్తి శరీర ఆకృతిపై ఎన్ని జోక్స్ దర్శనమిస్తాయో చెప్పనక్కర్లేదు. సినిమాల్లో సైతం బాడీ షేమింగ్ చాలా ఎక్కువగా కనిపిస్తుంటుంది. మనిషి రంగు నుంచి లావు, సన్నగా ఉండటం.. ముక్కు వంకర, మూతి వంకర అంటూ హేళన చేస్తుంటారు. అవి ఎదుర్కొన్న వారికే దాని తాలూకు బాధ ఏ స్థాయిలో ఉంటుందో తెలుస్తుంది. తాజాగా ఒక ఘటనను పరిశీలిస్తే.. కాదెవరూ బాడీ షేమింగ్‌కు అనర్హం అని అనిపిస్తోంది.

అగ్గిలా మారి వణికిస్తా..

తాజాగా సాక్ష్యాత్తు తెలంగాణ గవర్నర్ తమిళి సై తనను బాడీ షేమింగ్ విమర్శలను ఎదుర్కొంటున్నానని చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగించింది. కానీ ఆమె కాన్ఫిడెన్స్ ముందు బాడీ షేమింగ్ విమర్శలన్నీ మట్టిలో కలిసిపోయాయి. "నా శరీర రంగు గురించి కొందరు అదే పనిగా విమర్శలు చేస్తున్నారు. నేను నల్లగా ఉన్నానని అంటున్న ప్రత్యర్థులను అగ్గిలా మారి వణికిస్తా" అని గవర్నర్ తమిళిసై హెచ్చరించారు. శనివారం తమిళిసై చెన్నై తండయార్‌పేటలోని బాలికల ప్రైవేటు పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన రంగు.. నుదుటిని సైతం హేళన చేస్తు?న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను నలుపు అంటే అగ్గిలా మారుతానని, బట్టతల ఉన్న వ్యక్తి అంటూ విమర్శించేవారు.. ఓర్వలేనంతగా ఉన్నత స్థాయికి చేరతానని వ్యాఖ్యానించారు.

స్టార్ హీరోయిన్ సాయి పల్లవి సైతం..

నిజానికి గవర్నర్ తమిళ్ సైకి బాడీ షేమింగ్ విమర్శలు కొత్తేమీ కాదు. గతంలో కూడా ఆమెను దిష్టిబొమ్మగా చూపిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు వెలిశాయి. దీనిపై నెటిజన్లు పెద్ద ఎత్తున మండిపడ్డారు. కొందరు హీరోయిన్లకు కూడా బాడీ షేమింగ్ విమర్శలు ఎదురవుతూనే ఉన్నాయి. సినిమాల్లోనూ బాడీ షేమింగ్ ఎక్కువగా కనిపిస్తూ ఉంటుంది. సైడ్ క్యారెక్టర్స్ పరిస్థితి అయితే చెప్పనక్కర్లేదు. 'శ్యామ్ సింగరాయ్ మూవీ సమయంలో స్టార్ హీరోయిన్ సాయిపల్లవి సైతం బాడీ షేమింగ్‌ను ఎదుర్కొంది. దేవదాసి పాత్రలో సాయి పల్లవి అందంగా లేదంటూ తమిళనాట ఏకంగా ఒక వార్త ప్రచురితమవడం గమనార్హం. దీనిపై నెటిజన్లే కాదు.. తమిళిసై కూడా స్పందించారు. పొట్టిగా, నల్లగా, తనలా రింగుల జుట్టుతో పుట్టడమనేది మన చేతుల్లో లేదన్నారు. కేవలం మహిళలే బాడీ షేమింగ్‌కు గురవుతారని కానీ పురుషులకు అలాంటి పరిస్థితులు ఎదురు పడవన్నారు. 50 ఏళ్ల వయసులో ఉన్న పురుషులను కూడా యువకులుగానే చూస్తారని. కానీ స్త్రీలను మాత్రం అలా ఎన్నటికీ చూడరన్నారు.

సామాన్య మహిళల పరిస్థితేంటి?

గవర్నర్ అంతటి వారిపైనే బాడీ షేమింగ్ విమర్శలు వస్తుంటే.. సామాన్య మహిళల పరిస్థితేంటి? నిత్యం ఎక్కడ పడితే అక్కడ.. దారుణాతి దారుణంగా బాడీ షేమింగ్ విమర్శలను ఎదుర్కుంటూనే ఉంటారు. అయినా సరే.. పట్టించుకునే ప్రభుత్వాలేవి? పోలీసులేరి? చట్టం తన పని తాను చేసుకుపోతుందని పోలీసులు.. షీ టీమ్స్ ఏర్పాటు చేశామని ప్రభుత్వం చేతులు దులిపేసుకుంటున్నాయి. ఇక ఈ విషయాలను ఎవరికీ చెప్పుకోలేక తమలో తామే కొందరు మహిళలు కుమిలిపోతున్నారు. సొంత ఇంట్లో సైతం ఈ విమర్శలు ఎదుర్కొనే మహిళలు లేకపోలేదు. అయితే ఇది కొందరిని మానసికంగా దెబ్బ తీస్తే.. మరికొందరు మరింత దృఢంగా మారి ఎదురయ్యే అవమానాలను తమ ఎదుగుదలకు వినియోగించుకుంటారు. విమర్శలేవైనా సున్నితంగా ఉండాలే కానీ హద్దు దాటితే ఇబ్బందికరమే. ఎదిగే క్రమంలో తగిలే రాళ్లు అన్నీ ఇన్నీ కావు. వాటన్నింటినీ పునాది చేసుకుని ఎదిగితే మంచి స్థాయిలో ఉంటాం. లేదని కృంగిపోతే మనతో పాటు జీవితమూ అక్కడే ఆగిపోతుంది.

## ఇకపై ఆన్‌లైన్‌లో జోగులాంబ అమ్మవారి ఆలయ సేవలు..

## వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 13: రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో దశలవారీగా ఆన్‌లైన్ సేవలను విస్తరిస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సోమవారం అరణ్య భవన్ లో జోగులాంబ అమ్మవారి ఆలయ వెబ్‌సైట్‌ను మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆవిష్కరించి, ఆన్ లైన్ సేవలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడంతోపాటు వారి సౌకర్యార్థం ఇప్పటికే 36 ప్రధాన ఆలయాల్లో ఆన్‌లైన్‌లో పూజలు, వసతి బుకింగ్, ప్రసాదం పంపిణీ, తదితర సేవలను భక్తులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. దీంతో సేవలను పారదర్శకంగా, సులభంగా పొందగలుగుతున్నారని చెప్పారు.

దశలవారీగా ఆన్‌లైన్ సేవలను విస్తరిస్తున్నామని, అందులో భాగంగానే జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఆన్‌లైన్ సేవలను ప్రారంభించుకున్నామన్నారు. ఈనేపథ్యంలో ఇకపై భక్తులు ఆన్‌లైన్ మోడ్ ద్వారా దర్శన టిక్కెట్లు, పూజలు, అర్చనలు, ఇతర సేవలను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. కాగా, భక్తుల సేవలు ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా కృష్ణా పుష్కరాల సమయంలో సీఎం కేసీఆర్ ఆలయ అభివృద్ధి, వసతుల కల్పన కోసం నిధులు కేటాయించారని వెల్లడించారు. ఇప్పటికే జోగులాంబ ఆలయాన్ని పునర్ నిర్మించామని, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రసాద్ స్కీం కింద కూడా ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆలంపూర్ ఎమ్మెల్యే ఎం.అబ్రహం, సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప, ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ, ఆలయ ఈవో పురెందర్ కుమార్, యూనియన్ బ్యాంక్ డీజీఎం రమణతదితరులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్ బర్త్‌డే.. భారత జాగృతి రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీ : ఎమ్మెల్సీ కవిత




హైదరాబాద్, ఫిబ్రవరి 13:రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని భారత జాగృతి ఆధ్వర్యంలో 'కేసీఆర్ కప్–2023' రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో కేసీఆర్–2023 కప్ టోర్నీకి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొనాలని కవిత కోరారు.

కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, భారత్ జాగృతి జనరల్ సెక్రెటరీ నవీన్ ఆచారి, ఉపాధ్యక్షుడు మేడే రాజీవ్ సాగర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో లాల్ బహదూర్ స్టేడియంలో మహిళలు, పురుషుల విభాగంలో పోటీలు జరుగనున్నాయి. ప్రథమ బహుమతిగా ట్రోఫీ, మెడల్స్‌తో పాటు రూ.లక్ష నగదు, ద్వితీయ బహుమతిగా ట్రోఫీ, మెడల్స్‌తో పాటు రూ.75వేల నగదు, తృతీయ బహుమతిగా ట్రోఫీ, మెడల్స్ రూ.50వేల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

### దళిత క్రైస్తవ సమ్మేళనం పోస్టర్ విడుదల

దళిత క్రైస్తవ సమ్మేళనం పోస్టర్‌ను ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఫిబ్రవరి 15న దళిత క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో సికింద్రాబాద్ వెస్లీ డిగ్రీ కళాశాలలో జరగనున్న ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు.

దళిత క్రైస్తవ అభ్యున్నతి కోసం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ జన్మదినాన్ని దళిత క్రైస్తవ సంఘాలు పెద్ద ఎత్తున నిర్వహించనుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, టీఎస్ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మేడె రాజీవ్ సాగర్, దళిత క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరు న్యాయమూర్తు ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);.: సుప్రీంకోర్టుకు కొత్తగా పదోన్నతి పొందిన ఇద్దరు న్యాయమూర్తుల చేత భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ రాజేష్ బిందాల్ జస్టిస్ అరవింద్ కుమార్ కొత్త న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేశారు.సుప్రీంకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జిల నియామకం జరిగినట్టు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు గత శుక్రవారంనాడు ఒక ట్వీట్‌లో తెలిపారు. జస్టిస్ బిందాల్ అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ నుంచి సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందగా, జస్టిస్ కుమార్ గుజరాత్ హైకోర్టు చీఫ్ జస్టిస్ పదవి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారంతో సీజేఐతో కలిపి సుప్రీంకోర్టుకు పూర్తి స్థాయిలో 34 మంది జడ్జిల నియామకం జరిగింది. ఈ ఇద్దరు న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం గత జనవరి 31న ప్రతిపాదించగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆ నియామకాలకు ఆమోదముద్ర వేశారు.కాగా, 1961 ఏప్రిల్ 16న జన్మించిన జస్టిస్ బిందాల్ ఈ ఏడాది ఏప్రిల్‌లో 62వ ఏట పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే, సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి లభించినందున మరో మూడేళ్ల పాటు ఆయన సర్వీసులో ఉంటారు. హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు 62 కాగా, సుప్రీంకోర్టు జడ్జిల పదవీ విరమణ 65 ఏళ్లుగా ఉంది. జస్టిస్ కుమార్ 1962 జూలై 14న జన్మించగా, 2023 జూలైలో 61వ పడిలోకి అడుగుపెట్టారు. గతవారమే ఐదుగురు హైకోర్టు న్యాయమూర్తులు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొంది ప్రమాణస్వీకారం చేశారు.

## ఆఫ్ఘనిస్థాన్ లో భూకంపం..వణికి పోయిన జనం

ఫైజాబాద్(ఆఫ్ఘనిస్థాన్) ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఆఫ్ఘనిస్థాన్ దేశంలో సోమవారం ఉదయం భూకంపం సంభవించింది. ఆఫ్ఘనిస్థాన్ దేశంలోని ఫైజాబాద్ నగరానికి ఆగ్నేయంగా 100 కిలోమీటర్ల దూరంలో భూ ప్రకంపనలు సంభవించాయి. ఈ భూకంప ప్రభావం రిక్టర్ స్కేలుపై 4.3గా నమోదైంది. సోమవారం ఉదయం 6.47 గంటలకు ఫైజాబాద్ సమీపంలో 135 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ తెలిపింది.ఈ భూకంపం వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు నివేదికలు అందలేదు. సిరియా, టర్కీ భారీ భూకంపం తర్వాత ప్రపంచవ్యాప్తంగా భూమి కంపిస్తే చాలు ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. వేలాదిమందిని పొట్టనబెట్టుకున్న సిరియా, టర్కీ భూకంపం విషాద ఘటన మరవక ముందే మళ్లీ ఆఫ్ఘనిస్థాన్, భారత దేశాల్లో భూప్రకంపనలు సంభవించాయి.

## శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్‌కు అభినందనలు




హైదేరాబాద్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎమ్మెల్సీ బండా ప్రకాష్ శాసనమండలి వైస్ చైర్మన్ ఎన్నికవడం పట్ల 102 గోత్రాల కోమట్ల పొలిటికల్ మీడియా చర్మెన్ విడియాల సంజాయ్ కుమార్ గుప్తా హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు నేడు శాసన మండలి చైర్మన్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పులా గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేసి ప్రాధాన్యం కల్పిస్తున్నారని దీనికి నిదర్శనం బండా ప్రకాష్ మన్నారు. బండా ప్రకాష్ శాసనమండలి వైస్ చైర్మన్ గా నియమించడం102 గోత్రాల కోమట్ల తరపున అభినందనలు తెలిపారు. ఈ నెల 17 న జరిగే ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్విహించాలని పిలుపు నిచ్చారు.

## ఏరోఇండియా షోలో అబ్బురపరిచిన ప్రచండ్ హెలికాప్టర్ విన్యాసాలు




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: కర్ణాటకలోని బెంగళూరులో ఏరో ఇండియా–2023 ప్రదర్శన ఘనంగా ప్రారంభమైంది. బెంగళూరులోని యలహంకలోని వైమానిక కేంద్రంలో ఐదు రోజులపాటు ఈ ప్రదర్శన కొనసాగనుంది. ఇందులో భాగంగా భారత్‌లో తయారైన తేలికపాటి హెలికాప్టర్.. ప్రచండ్ ఆహుతులను ఆకట్టుకున్నది. హెలికాప్టర్‌తో పైలట్లు చేసిన విన్యాసాలు అందరినీ అబ్బుర పరిచాయి. ఈ ప్రదర్శనలో భారత్‌లో తయారైన యుద్ధవిమానాలు, తేలికపాటి హెలికాప్టర్లను ప్రదర్శిస్తున్నారు. మొత్తం 109 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ షోకు హాజరయ్యారు.

ఏరో ఇండియా ప్రదర్శనను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. రక్షణరంగంలో భారత్ బలోపేతమైందన్నారు. తక్కువ ఖర్చుతోనే రక్షణ పరికరాలను తయారుచేస్తున్నామని వెల్లడించారు. రక్షణరంగ సామగ్రిని ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా ఇక్కడే వివిధ వాహనాలను తయారుచేసుకుంటున్నామని పేర్కొన్నారు. రక్షణరంగంలో పెట్టుబడులు పెట్టాలని ప్రైవేటు సంస్థలను కోరారు. విదేశాలకు ఎగుమతి చేసే రక్షణ సామగ్రిని ఆరు రెట్లు పెంచామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎన్నో కొత్తపుంతలు తొక్కామని చెప్పారు. పరిశ్రమలు ఇచ్చే అనుమతులను సరళతరం చేశామని వెల్లడించారు. కేంద్ర బడ్జెట్‌లో వస్తువుల తయారీ పరిశ్రమలకు పెద్దపేటీ వేశామన్నారు.

# కోర్టుకు తెలపకుండా మాస్టర్ ప్లాన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దు

హైదరాబాద్ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కామారెడ్డి మాస్టర్ ప్లాన్ పై సోమవారం హైకోర్టు లో విచారణ జరిగింది. కాగా మాస్టర్ ప్లాన్ నిర్ణయాన్ని హోల్డ్ లో పెట్టామని రాష్ట్రప్రభుత్వం కోర్టుకు తెలిపింది. అయితే కోర్టుకు తెలపకుండా మాస్టర్ ప్లాన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. అలాగే సింగిల్ బెంచ్‌లో ఉన్న మరో పిటిషన్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఇంప్లీడ్ చేస్తూ.. తదుపరి విచారణ ఏప్రిల్ 17వ తేదీకి వాయిదా వేసింది.కాగా డివిజన్ బెంచ్‌లో పార్టీ ఇన్ పర్సన్‌గా కెఏ పాల్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. రైతుల అభ్యంతరాలను తీసుకోకుండా మాస్టర్ ప్లాన్‌పై జీవో ఇచ్చారని పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్‌పై ప్రభుత్వ నిర్ణయం తెలుపాలని గత విచారణలో హై కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి రైతులు ఉద్యమ బాట పట్టారు. దీంతో రైతులకు మద్దతుగా ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. కాగా ఇప్పటికే మాస్టర్ ప్లాన్‌ను కౌన్సిల్ రద్దు చేసింది. హైదరాబాద్: కామారెడ్డి మాస్టర్ ప్లాన్ కు వ్యతిరేకంగా అందోళనచేస్తున్న రైతులకు ఊరట లభించింది.

హై కోర్టుకు చెప్పకుండా మాస్టర్ ప్లాన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని సర్కార్ ను న్యాయస్థానం ఆదేశించింది. మాస్టర్ ప్లాన్ వివాదం పై ప్రభుత్వ వైఖరి ఎంటో చెప్పాలని వివరణ అడిగింది. మాస్టర్ ప్లాన్ నిర్ణయాన్ని ప్రస్తుతం హోల్డ్ లో ఉంచామని ప్రభుత్వ తరుపు న్యాయవాది కోర్టుకు చెప్పారు. ఇదే అంశంపై సింగిల్ బెంచ్‌లో ఉన్న పిటిషన్‌ను డివిజన్ బెంచ్‌తో కలిపి విచారణ చేస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది.కామారెడ్డి రైతులకు కోర్టులో స్వల్ప ఊరట లభించింది.. ఇప్పటికే మాస్టర్ ప్లాన్‌ను వెనక్కి తీసుకుంటున్నట్టు కామారెడ్డి జగిత్యాల కౌన్సిళ్లు ప్రకటించినప్పటికీ ప్రభుత్వం విత్ డ్రా జీవోను తీసుకురాలేదు. ఈ నేపథ్యంలో కేఏ పాల్ వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు 13వ తేదీలోపు ప్రభుత్వ నిర్ణయాన్ని స్పష్టం చేయాలని గత విచారణలో పేర్కొన్నది.. దీనిపై సోమవారం జరిగిన విచారణ సందర్భంగా ప్రస్తుతం మాస్టర్ ప్లాన్‌ను హోల్డ్‌లో పెట్టామని ప్రభుత్వం తరఫున జిపి కోర్టుకు వివరించారు. విత్ డ్రా పై నిర్ణయం చెప్పాలని గతంలోనే స్పష్టం చేసినప్పటికీ ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది.. మాస్టర్ ప్లాన్‌పై ప్రభుత్వం హోల్డ్‌లో ఉంచిన నిర్ణయాన్ని రివొక్ చేయాలంటే తప్పనిసరిగా కోర్టుకు చెప్పాలంటూ హైకోర్ట్ ఆదేశించింది. అప్పటివరకు మాస్టర్ ప్లాన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ హైకోర్టు స్పష్టం చేసింది. ఇక కోర్టు తీర్పుతో కామారెడ్డి రైతులు హర్షం వ్యక్తం చేశారు. విచారణ సందర్భంగా కోర్టుకు వచ్చిన కామారెడ్డి రైతులు హై కోర్టు గేట్ వద్ద చీఫ్ జస్టిస్‌తో పాటు కే ఏ పాల్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇక తదుపరి విచారణను హైకోర్టు ఏప్రిల్ 17కు వాయిదా వేసింది. మరో వైపు సింగిల్ బెంచ్‌లో దాఖలు చేసిన పిటీషన్‌ను సీజే ధర్మాసనం ముందు మెన్షన్ చేయడంతో రైతు పిటిషన్‌లతో పాటూ పాల్ పిటిషన్ కలిపి విచారణ చేయడానికి స్వీకరించింది. దీంతో పాల్ పార్టీ ఇన్ పర్సర్‌గా రైతుల తరుఫు తానే వాదనలు వినిపించనున్నారు.

# ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో విశ్వాసం : మంత్రి జగదీశ్ రెడ్డి




యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 13: ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న చర్యలతో ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రిలో మంత్రి జగదీశ్ రెడ్డి డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆనాడు సమైక్య పాలకుల నిర్లక్ష్యంతో మంచి నీళ్లు కూడా సరిగ్గా దొరక్కా తెలంగాణాలో చాలా మంది కిడ్నీ వ్యాధుల బారిన పడ్డారని గుర్తు చేశారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా డయాలసిస్ సేవల్ని అందించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 9 కేంద్రాలను సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు.

పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవల్ని అందించేలా వైద్య రంగంలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని స్పష్టం చేశారు. మారుమూల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా ప్రసూతి వైద్యాన్ని అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మెడికల్ హబ్‌గా మారిందన్నారు. మెడికల్ కాలేజీల ఏర్పాటుతో సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు అందుతున్నదని మంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.

# కీసరగుట్టలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు.. రూ. కోటి నిధులు మంజూరు

మేడ్చల్, ఫిబ్రవరి 13: మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వం రూ. కోటి నిధులను మంజూరు చేసింది. ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. ఈ ఏడాది కీసరగుట్టకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున నిధులను రూ. 50 లక్షల నుంచి రూ. కోటి వరకు పెంచారు. గత ఏడాది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 3 లక్షల మంది భక్తులు తరలివచ్చారు. ఈ సంవత్సరం ఆ సంఖ్య 5 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది.

### భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి ఆన్‌లైన్ సేవలు..

శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్ సేవలు ఆదివారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. వీఐపీ దర్శనం, అభిషేకం, కల్యాణం కోసం ఆన్‌లైన్ ద్వారా స్లాట్ బుకింగ్‌కు భక్తులు వారి అనుకూల సమయంలో చేసుకోనే విధంగా కీసరగుట్ట దేవాలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. స్లాట్ బుక్ చేసుకున్న భక్తుల వాహనాలకు జడ్పీ గెస్ట్‌హౌజ్ వరకు అనుమతించనున్నారు. వివరాలకు 9701427444 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

### సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు : మంత్రి మల్లారెడ్డి

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు రూ. కోటి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి మల్లారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందన్నారు. 6 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసేలా అధికారులను ఆదేశించామని తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 13: (నేటినిజం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 19 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, ఇంచార్జి డి.ఆర్.ఓ టి. శ్రీనివాస్ , ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# స్పైరోస్ టాలెంట్ టెస్ట్ లో కిడ్స్ కాన్వెంట్ విద్యార్థుల ప్రతిభ



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 13: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల లో స్వైరోస్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచి మొదటి, రెండవ, తృతీయ, ఏడవ స్థానాలు కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. విద్యార్థులు వీరికి మొదటి బహుమతి ఎస్.ఫణీశ్వర్ 5 వేల రూపాయలు రెండవ బహుమతి ఆర్. లీకిత్ 3వేల రూపాయలు ముడవ బహుమతి ఈ. శశాంక్, ఏడవ బహుమతి ఎస్. నిఖిల్,బి.సాయి సాహితి 5 వందల రూపాయలు ముఖ్యఅతిథి మామిడాల ప్రవీణ్ చేతుల మీదుగా నగదు పాటు మెడల్స్, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. జిల్లాలో మొదటి, మూడు స్థానాలు,ఎడవ స్థానాలు ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచినందుకు సంతోషకరమని ప్రిన్సిపాల్ దరక్షన్ వసుపియ అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

# జగనన్న గృహ పథకాల్లో భారీ దోపిడీ: ఎంపీ రఘురామ

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జగనన్న గృహ పథకాల్లో భారీ దోపిడీ జరిగిందని, ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారుడికి కూడా ఇల్లు ఇవ్వలేదని ఎంపీ రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఇంటికి ఒక్క రూపాయి కూడా కట్టవద్దని ఎన్నికల ప్రచారంలో జగన్ అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సగం ఇళ్లు మంజూరు చేసినా నిర్మాణం చేపట్టలేదని ఆరోపించారు. ప్రధానమంత్రి స్కీమ్ కింద రూ. లక్షా 50 వేలు వస్తుందని, ఏపీ ప్రభుత్వం ఇచ్చేది రూ.30 వేలు మాత్రమేనని ఆయన అన్నారు. ప్రజలు రూ.5 లక్షలు అప్పు చేసి ఇల్లు కట్టుకుంటు న్నారని, జగన్ ప్యాలెస్ వీడి కాలనీలను సందర్శించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత అప్పు చేసిందో అడిగే హక్కు గవర్నర్‌కు ఉంటుందన్నారు. గత గవర్నర్ ఆమోదించిన జీవోలను కోర్టు కొట్టివేసిందని రఘురామ పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌తో రాజ్యాంగ సంరక్షణ జరుగుతుందని, అబ్దుల్ నసీర్ మంచి న్యాయ కోవిదుడని ఆయనను ఏపీ గవర్నర్‌గా నియమించారని రఘురామ అన్నారు. అయితే గవర్నర్‌ను మారుస్తారని సీఎం జగన్ ఊహించలేదని అన్నారు. చర్చిలకు, నిర్మాణాలకు ప్రజల సొమ్మును కేటాయిస్తున్నారని, గత గవర్నర్ ఎన్నో జీవోలకు సంతకాలు పెట్టారని.. వాటిని కోర్టు కొట్టేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత అప్పు చేసిందో అడిగే హక్కు గవర్నర్‌కు ఉంటుందన్నారు.

# ఆ కారణంగా సీఎం జగన్‌పై నిర్ణయం తీసుకోలేను... అటార్నీ జనరల్

అమరావతి ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ : రాజధాని తరలింపుపై ఢిల్లీలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కోర్టుధిక్కార నేరం కింద పరిగణించాలని జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడా శ్రావణ్ లేఖపై అటార్నీ జనరల్ వెంకటరమణి స్పందించారు. గత నెలలో ఢిల్లీలో జరిగిన పారిశ్రామిక వేత్తల సదస్సులో విశాఖ రాజధాని కాబోతుందంటూ సీఎం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు లో కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఇటువంటి ప్రకటన న్యాయవ్యవస్థ స్వతంత్రతకు భంగం కలిగించడమే అని పేర్కొన్నారు. సీఎంపై సూమోటో కంటెంట్ తీసుకోవాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రార్, అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా కు శ్రావణ్ లేఖ రాశారు .అయితే... గతంలో తాను ఏపీ ప్రభుత్వం తరపున కేసులు వాదించి ఉండటంతో దీనిపై నిర్ణయం తీసుకోలేనని పేర్కొంటూ శ్రావణ్‌కు అటార్నీ జనరల్ తిరిగి లేఖ రాశారు. ఈ లేఖపై చర్యలు తీసుకోవాలని సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కు లేఖ పంపుతున్నట్టు పేర్కొన్నారు.

# తుమ్మనపల్లి శ్రీనివాస్ కు కరోనా యోధ అవార్డ్ ప్రదానం

సిద్దిపేట ఫిబ్రవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );లోక్ సత్తా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మరియు సిద్దిపేట కోర్టు బాధ్యతలు నిర్వహిస్తున్న తుమ్మనపల్లి శ్రీనివాస్ కరోనా కష్ట కాలంలో పేద ప్రజలకు నిత్యావసర సరుకులు , బియ్యం , కూరగాయలు దాదాపు ఒక 2000 మందికి కరోనా సమయంలో సేవలన్దిన్చినందులకు గాను హైదరాబాద్ కు చెందినా ధీ లీడర్స్ పేజీ సంస్థ కరోనా వారియర్ గా కరోనా యోధునిగా అవార్డ్ ఇచ్చి సిద్దిపేట బార్ అసొసియేషన్ లో ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్య నిర్వాహకులు బొల్లు నర్సింహ యాదవ్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్ర సాధనలో సిద్దిపేట జిల్లా ఫోరంను స్థాపించి విశేష కృషి చేసినారన్నారు. ఫలితంగా 2016 లో అక్టోబర్ 10 న సిద్దిపేట కేంద్రంగా జిల్లా ఆవిర్భావం జరిగింది. 2009 మరియు 2014 లోక్ సత్తా పార్టీ పక్షాన ఎమ్మెల్యే అభ్యర్థిగా సిద్దిపేట నియోజకవర్గం నుండి పోటీ చేశారు,అనేక ప్రజాస్వామిక సంస్కరణల ఉద్యమంలో పాల్గొని ప్రఖ్యాతి పొందిన తుమ్మనపల్లి శ్రీనివాస్ సిద్దిపేట కేంద్రంగా రెండు దశాబ్దాలు న్యాయవాదిగా పేదల పక్షాన రైతుల పక్షాన నిర్వాసితుల పక్షాన పోరాడి న్యాయవదిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నరన్నారు. తుమ్మనపల్లి శ్రీనివాస్ కరోనా కష్ట కాలంలో పేద ప్రజలకు నిత్యావసర సరుకులు , బియ్యం , కూరగాయలు దాదాపు ఒక 2000 మందికి కరోనా సమయంలో సేవలు చేశారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు సాయిబాబా,మంతురి సత్యనారాయణ, చంద్రారెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఎం శ్రీధర్ రావు, ఐరెని రాజ్కుమార్,తోటపల్లి రాజ్ కుమార్, వేంకట చారీ, వెంకటేష్, పర్వతం రాములు మరియు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ కాజీపేట సత్యనారాయణ తదతరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేసుకోవాలి- సర్పంచ్ నవీన రాజు



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 13: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలలో అందరూ కంటి పరీక్షలు చేసుకోవాలని ఆరెపల్లి సర్పంచ్ నవీన రాజు అన్నారు. వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామంలో సోమవారం స్థానిక సర్పంచ్ నవీన రాజు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 18 సం.ల పై బడిన వారు తమ ఆధార్ కార్డు తీసుకొని వచ్చి కంటి వెలుగు శిబిరము లో పరీక్షలు చేయించుకొని కంటి వెలుగు కార్యక్రమము ను విజయవంతం చేయాలన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ అధికారులు, వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తరపు వినియోగదారుల కోసం నూతన తరపు భీమా : పాలసీ బజార్ యొక్క వినూత్నమైన ఆరోగ్య, సంపద మరియు భీమా పరిష్కారాలు




హైదరాబాద్, ఫిబ్రవరి 13:మారుతున్న వినియోగదారుల అవసరాలను పరిగణలోకి తీసుకుని పాలసీ బజార్, తమ భీమా భాగస్వాములతో కలిసి తమ వినియోగదారుల కోసం వినూత్నమైన ఆరోగ్య భీమా, సంపద సృష్టి మరియు జీవిత భీమా కవరేజీ అందిస్తుంది. ఈ బ్రాండ్ తమ భీమా భాగస్వామి నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ మరియు టాటా ఏఐఏతో కలిసి పూర్తి సమ్మిళిత ఆఫరింగ్ కోసం పెరుగుతున్న డిమాండ్ అవసరాలను తీర్చడం కోసం ఈ పరిష్కారం అభివృద్ధి చేసింది. ఈ నూతన ఆరోగ్య+సంపద+లైఫ్ ఆఫరింగ్ ఇప్పుడు యులిప్ మరియు ఆరోగ్య భీమా ప్రయోజనాలను మిళితం చేయడంతో పాటుగా మరణం, వ్యాధులకు వ్యతిరేకంగా భద్రతను సైతం అందించి వినియోగదారులకు సంపద సృష్టి సైతం చేయనుంది. ఈ ఉత్పత్తి ఆవిష్కరణ గురించి పాలసీ బజార్ సీఈఓ ? ప్రెసిడెంట్, సర్బ్వీర్ సింగ్ మాట్లాడుతూ " జీవిత భీమా, ఆరోగ్య భీమా మరియు పెట్టుబడుల ప్రయోజనాలను ఏకకాలంలో పొందేలా సమగ్రమైన పరిష్కారాలను కోరుకుంటున్న వినియోగదారుల అవసరాలను పాలసీబజార్ గుర్తించి ంది. పాలసీ హోల్డర్ల ఆర్థిక భద్రతను బలోపేతం చేసే క్రమంలో వినియోగదారులే ముందు అంటూ అత్యంత జాగ్రత్తగా దీనిని తీర్చిదిద్దాము" అని అన్నారు. బహుళ భీమా పథకాలు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా ఒకే పాలసీలో అన్ని రకాల ప్రయోజనాలనూ ఈ పాలసీ అందిస్తుంది. ఇన్వెస్ట్‌మెంట్‌తో కలిసిన భీమా ప్లాన్ కొనుగోలు చేయడంతో పాటుగా వ్యక్తిగత ఆరోగ్య భీమా ప్రణాళిక లేని వారికి అనుకూలంగా ఉంటుంది. ఈ ప్లాన్ కేవలం పాలసీబజార్ వెబ్‌సైట్‌పై మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్‌తో పలు ప్రయోజనాలను వినియోగదారులు పొందవచ్చు. ఇప్పుడు ప్లాన్ కొనుగోలు చేస్తే, వర్తించే ప్రీమియంలను 10 సంవత్సరాల బ్లాక్స్ వరకూ ఒకేలా చెల్లించవచ్చు. అంతేకాకుండా ఇది అత్యద్భుతమైన పన్ను ఆదా పథకం. ఆదాయ పన్ను చట్ట ప్రకారం పలు ప్రయోజనాలు లభిస్తాయి. ఈ ప్లాన్ బూస్టర్ ప్రయోజనంతో వస్తుంది. దీనివల్ల రెండు క్లెయిమ్ ఫ్రీ సంవత్సరాలలో భీమా చేసిన మొత్తం రెట్టింపయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్లాన్‌తో పాటుగా నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలు కూడా భాగం కావడం వల్ల పాలసీ కొనుగోలు చేసిన తొలి రోజు నుంచే వార్షిక ఆరోగ్య పరీక్షల కవరేజీని వినియోగదారులు పొందవచ్చు.

# కరాటే పోటీల్లో పత కాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా ఎస్పీ : అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 13: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా పోలీస్ అధికారి కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు . ఈ మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 12 తేదీన నుండి పలు జిల్లాలకు చెందిన క్రీడాకారులతో నిర్వహించిన సు డా చైర్మన్ కప్ -2023 ఓకెనావా కరాటే సంస్థ వారు నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో పాల్గొన్న వేములవాడ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కి చెందిన । కుమితే విభాగంలో సీనియర్ ఎండి. అప్సర్, ఏ. హరి హ రు న్, మణిదీప్ బంగారు పతకాలు, అలాగే జూనియర్ విభాగంలో వశిష్ట, పవన్ రాజ్, వివేక్, అమిత్, యశ్వంత్, ఎండి షాహిద్, శశిర్ వివేక్, బాలికల విభాగంలో కాంస్య పత కాలు సాధించగా , ఇండివిజల్ కటా, కుమ్మితే విభాగం లో జి. మాన్యస్విని , సుమేరా వెండి పతకాలు సాధించినట్లు జిల్లా స్పోర్ట్స్ కరాటే -డో అసోసియేషన్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు.

# టైగర్ ష్రాఫ్ కారెరా కళ్లద్దాలు ప్రోల్‌తో సహకరిస్తాయి



హైదరాబాద్, ఫిబ్రవరి 13: ప్రముఖ ఇటాలియన్ లైఫ్‌స్టైల్ స్పోర్ట్స్ కళ్లద్దాల బ్రాండ్ కారెరా, బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ప్రసిద్ధ యాక్టివ్ లైఫ్‌స్టైల్ బ్రాండ్ అయిన ప్రోల్‌తో కలిసి 'కరెరా ప్రోల్' కళ్లద్దాల సేకరణను ప్రారంభించేందుకు తన సహకారాన్ని ప్రకటించింది. ఈ అసోసియేషన్ ద్వారా కారెరా ఔత్సాహిక యువ కస్టమర్‌లు మరియు సహస్రాబ్ది సమూహాలలో తన ఆకర్షణను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. టైగర్ ష్రాఫ్ కారెరా ప్రోల్ నూతన సేకరణను ధరించిన వారి యొక్క బోల్డ్ ప్రత్యేకమైన శైలిని కలిగి ఉంది. భారతదేశం అంతటా బ్రాండ్ ఉనికిని బలోపేతం చేయడానికి అన్ని ఛానెల్‌ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయబడుతుంది. ఈ అసోసియేషన్ ప్రకటనపై, సఫిలో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అశుతోష్ వైద్య. లిమిటెడ్ "భారతదేశంలో అత్యంత ఆశాజనకమైన జీవనశైలి బ్రాండ్‌లలో ఒకటైన టైగర్ ష్రాఫ్‌తో భాగస్వామ్యం కావడం మాకు చాలా సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు – ఇది తక్కువ వ్యవధిలో యువతలో అపూర్వమైన ప్రజాదరణను పొందిం ది, అంకితభావం , ఫిట్ లైఫ్‌స్టైల్‌కి చిహ్నంగా నిలిచే స్టార్ కారణంగా. యువత కోసం, మార్గాన్ని అనుసరిం చడానికి అనేకమందిని నిరంతరం ప్రేరేపించారు. ప్రోల్ అనేది కారెరా యొక్క బ్రాండ్ విలువలను సంపూర్ణంగా ప్రతిబింబించే శక్తి, విశ్వా సం మరియు కొనసాగింపు యొక్క అనుభూతిని కలిగి ఉంటుంది. కరెరా ప్రోల్' సేకరణ క్రీడలు జీవనశైలి ఔత్సాహికులలో అత్యంత ప్రజాదరణ పొందుతుందని ముఖ్యంగా మిలీనియల్స్ ద్వారా స్వీకరించబడుతుందని నేను విశ్వసిస్తున్నాను అని ఆయన అన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.